ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
గురువారం,మే, 08,2025
పేజీలు : 8

## ఈనెల 9 న తుంకుట మున్సిపాలిటీలో గ్రామసభ

మేడ్చల్ జిల్లా, కలెక్టరేట్, మే 07 (ప్రజా దర్బార్):ఎలివేటెడ్ కార్డార్ నిర్మాణం కోసం భూ సేకరణ పునరావాస, పునరుపాది కల్పన కొరకు, తూముకుంట మునిసిపాలిటీలో గ్రామసభ నిర్వహించబడుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్ పెట ఓఆర్ఆర్ జంక్షన్ వరకు, కారిడార్ నిర్మాణం ఉంటుందని అన్నారు. హకీంపేట తూముకుంట దేవరాంజాల్ లొ గల అభ్యంతరం ఉన్న ప్రజలు ఈనెల 9న తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించే గ్రామసభలో పాల్గొనాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

# రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మరిపెడ ప్రజా దర్బార్ మే 7 :- భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మండలం అబ్బాయి పాలెం, ఎల్లంపేట, దంతాలపల్లి మండలం రామవరం, వేములపల్లి, వంతడపుల, నరసింహులపేట, ఉగ్గంపల్లి చిన్న గూడూరు మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో జిల్లాలోని దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినందున అక్కడ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు వేగంగా ఉచిత సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత దరఖాస్తుల నమోదు ప్రక్రియ, ఆన్లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, చైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. మండలంలో

ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ ప్యాక్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న అబ్బయ్యపాలెం, ఎల్లంపేట, రాజవరం, వేములపల్లి, ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న వంతడుపుల , ఉగ్గంపల్లి గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎఫెక్యూ నామ్స్, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేవిధంగా సంబధిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ , గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా చేయు సందర్భంలో లారీలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ ఏలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తహసిల్దార్లు, సైదులు, సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు:జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 07 (ప్రజాదర్బార్): ధాన్యం కొనుగోళ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి బిల్లులు వస్తాయి...

### శుద్ధపల్లి కాంగ్రెస్ నాయకులు



మాడుగుల మే 7( ప్రజా దర్బార్) పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన శుద్ధ పెల్లి గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోడ్పాటుతో ఇల్లు కట్టుకుంటున్న వారికి దశలవారీగా బిల్లులు వస్తాయని శుద్ధ పెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీనివాస్, గజ్జ సత్యం గౌడ్ లు తెలిపారు. గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లేనిపోని మాటలతో ఇందిరమ్మ లబ్ధిదారులను పక్కదోవ పట్టిస్తున్నారని వారి మాటలను పట్టించుకోవద్దని వారు అన్నారు. పదేళ్ల ఆ పార్టీ పాలనలో ఒక్కరికన్నా ఇల్లు మంజూరు చేసిన చరిత్ర లేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే చూసి ఓర్వలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతి ఒక్కరికి బిల్లులు వచ్చే విధంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యార నరసింహులు కృషి చేస్తున్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బండారు పుల్లమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ,ఏప్రిల్ 7(ప్రజాదర్బార్)మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ 1వ వార్డుకు చెందిన బండారు పుల్లమ్మ ఇటీవలే స్వర్గస్తులైనారు.కాగా ఈరోజు వారి పెద్దకర్మను కుటుంబ సభ్యులు పట్టణంలోని రామచంద్రగూడెం ఎస్ వి గార్డెన్స్ లో నిర్వహించారు.ఇట్టి పెద్దకర్మకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై పుల్లమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో పూనాటి లక్ష్మీనారాయణ,కూనాల గోపాలకృష్ణ,మోహ న్రావు మరియు బండారు పుల్లమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఎంపీడీవో హామీ నెరవేరుతుందా...?

### - వెంకంపాహాడ్‌లో ఉత్కంఠ..!!- మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం..- నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు

మరిపెడ ప్రజా దర్బార్ మే 07:– మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు మేం చెప్పినట్టే చేయాలి అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని



గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నుండి ఇల్లు తీసుకొచ్చుకున్నానని, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న, తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్, తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ, తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబం కల ఇల్లు... ఆ కలను నిజం చేస్తున్నాం

### -జాబితాలో పేరు లేని వారు ఆందోళన పడవద్దు-గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి



పినపాక, మే 07, ప్రజాదర్బార్: రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి అన్నారు. బుధవారం పినపాక మండలం గొట్టెల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ఇళ్లు లేక పేద ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, మలివిడతలో అధికారులు లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేస్తామని తెలిపారు. అర్హులు కాకపోయిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయరాదని స్పష్టం చేశారు. ఎవరైనా అర్హుల జాబితాలో తప్పులు చేస్తే దానికి బాధ్యత వహించేది సంబంధిత అధికారి మాత్రమే అని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షాల నేతలు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, తుళ్లూరు బ్రహ్మయ్య , బాల సాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్, స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ తాతారావు, డిఎల్పిఓ సుధీర్ కుమార్, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతిథులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేదల కళ్లలో ఆనందమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

# అప్పుల బాధ ఉన్నా.. సంక్షేమ ఫలాలు అమలు

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





వాజేడు/వెంకటాపురం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,మే 07(ప్రజాదర్బార్): రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎడ్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చుడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉ ద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు.

నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు: భద్రాచలం నియోజకవర్గం

లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు.కలెక్టర్ దివాకర టి ఎస్: ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉ న్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సులు.

## రేగొండ భూ భారతి సదస్సులో వెల్లడించిన ఎమ్మెల్యే..

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 7.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో (బుధవారం)తహసీల్దార్ల శ్వేతా, సత్యనారాయణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన మరియు పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు ఆధార్ కార్డు ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, 10వ తేదీన రేగొండ మండలంలో ఒక గ్రామంలో జరిగే భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు ఉన్నారు.



## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం



కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధిబీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిరవించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున గౌరవ కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నరు

## బునాది గాని కాలువ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి(బీబీనగర్) మే 07 (ప్రజాదర్బార్) రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బునాదిగాని కాలువ పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం బీబీనగర్ మండల పరిధిలోని మక్తానంతారం గ్రామంలో గల ఏర్రగుంట వద్ద బునాదిగాని కాల్వ పనులు త్వరితగతిన ప్రారంబించడానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, రైతులు, స్థానిక నాయకులతో కలిసి బునాది గాని కాలువ ను పరిశీలించడం జరిగింది. అనంతరం కాలువ పనులు త్వరితగతిన ప్రారంబించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, ఆర్డీవో క్రిష్ణా రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (లాండ్ ఎక్వసేషన్) జగ్గన్నాదరావు, ఇరిగేషన్ యస్సి వెంకటేశ్వర్లు, ఈఈ పోచమల్లు, డీఈ లావణ్య, ఏజెన్సీ వారితో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పునాది గాని కాలువ పునరుద్ధరణకు ప్రభుత్వం 269 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. 2004లో దివంగత రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బునాదిగాని కాలువను మొదలు పెట్టడం జరిగిందని, 2.5 మీటర్లు ఉన్న కాల్వ వెడల్పును ప్రస్తుతం 6.5 మీటర్లుగా పెంచడం జరుగుతుందని, దీనివల్ల కాలువలో నీటి నిల్వ పెరగడంతోపాటు దాదాపు 98 కిలోమీటర్ల దూరం వరకు కాలువ నీరు ప్రవహించే విధంగా బునాదిగాని కాలువను పునరుద్ధరణ చేస్తున్నామని అన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రేఖ బాబు, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, సోమ శివకుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాల ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లను తొలగించిన ఎస్ఎఫ్ఐ నాయకులు




దేవరకొండ, మే 7, (ప్రజాదర్బార్):భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల ప్రభుత్వా అనుమతిలు లేకుండానే ముందస్తుగా ఫ్లెక్సీలు, బ్యానర్లను అందించిన ప్రచారం చేస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించి అడ్మిషన్ సెంటర్ కు తాళాలు వేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లు, ఐపీఎల్, ఐఐటీ, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాలకు ఇలాంటి ప్రభుత్వాలు మతులు లేవని, ప్రభుత్వా అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, వివిధ రకాల బ్రోచర్ల ద్వారా ప్రచారం చేయడం నిబంధనల ప్రకారం విరుద్ధమని అన్నారు. జిల్లా, మండల విద్యాధికారులు ఆ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని ప్రకటించినప్పటికీ పాఠశాల యాజమాన్యం ప్రచారం కొనసాగించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, కార్తీక్, అర్జున్, నాని, మనోహర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చట్టం ప్రకారం తప్పనిసరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి:మోమిన్ పేట సిఐ జి వెంకట్



మోమిన్ పేట మే 7 ప్రజాదర్బార్. తెలంగాణ చట్టం ప్రకారం ప్రతి ఫంక్షన్ హాల్ యజమానులు, పెట్రోల్ పంపు యజమానులు, రోడ్ సైడ్ కున్న ఫర్టిలైజర్ షాప్స్ దుకాణా దారులు, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మోమిన్ పేట సిఐ జి వెంకట్ తెలిపారు. మంగళవారం మోమిన్ పేట సిఐ కార్యాలయంలో వివిధ రకాల దుకాణా దారుల యజమానులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో నేర ప్రవృత్తిని నివారించేందుకుగాను ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరం చేసిన వ్యక్తులను త్వరితగతిన గుర్తించగలమన్నారు. అందుకుగాను తప్పనిసరిగా మండల పరిధిలోని రోడ్ సైడ్స్ ఉన్న ఫర్టిలైజర్ షాప్స్, ఫంక్షన్ హాల్స్ ,పెట్రోల్ పంపులు, వివిధ రకాల దుకాణా దారులు, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని అందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టడమే కాకుండా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్న, గ్రామంలో కొత్త వ్యక్తులు తిరుగుతున్న ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను సీకెమెరాల ద్వారా వారిని సునాయాసంగా గుర్తించవచ్చు అన్నారు. అందుకు సీసీ కెమెరాలు ఏకైక మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్,. మండల పరిధిలోని ఫంక్షనల్, పెట్రోల్ పంపు ఫర్టిలైజర్ షాపుల యజమానులు, తదితరులు ఉన్నారు.

# తలసేమియా చిన్నారులకు అండగా ఉందాం..

## - గ్రామ, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు- సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం- ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య





ఖమ్మం ప్రతినిధి, మే 7 (ప్రజాదర్బార్) : తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దని, ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే చిన్నారులను చూస్తున్నామని ఎక్కువమంది బాధపడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కూడా తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. తాను 2018-19లో ఏడాది గల తలసేమియా పిల్లలను చూశానని పిల్లలు మంచిగా ఎదిగారని సంతోషంగా ఉందన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్‌ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలి

## బిఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్, మే 07(ప్రజా దర్బార్)ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున రాష్ట్ర ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు చేపట్టిన రథయాత్ర హుస్నాబాద్ కు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని రథయాత్రకు స్వాగతం పనికి ఆటో కార్మికుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పుడు ఆటో కార్మికులకు ఆదుకుంటామని ఇచ్చిన హామీ దాదాపు పదిహేను నెలలు గడిచిన ఆటో కార్మికులను పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు భృతి చెల్లించి అందరిని ఆదుకుంటాని గొప్పలు చెప్పుకున్నారు కానీ దానిని అమలు చేయడం లేదనీ అదేవిధంగా ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరన్నర గడిచిన పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రము లో ఏడు లక్షలగా ఆటో నడుపుకు%శీ%ట్టు జీవనము సాగిస్తున్నారనీ ఆటోలు సరిగా నడువగా వారి కుటుంబాలు రోడ్ల మీద పడ్డాయి ఆటోలు కొనుగోలు చేయడం కోసం ఫైనాన్స్ లు తీసుక వచ్చి కట్టలేక అప్పుల పాలవుతున్నారు కొంతమంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితిలు ఉన్నాయని ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రథయాత్రలో పాల్గొన్న రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఈనెల 27 న హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర వేల మంది ఆటో కార్మికులతో పెద్ద ఎత్తున మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆటో జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు మంద రవీకుమార్, హుస్నాబాద్ బాధ్యులు సావుల శ్రీనివాస్, అక్బర్ ,వెంకటేష్, ఐలయ్య, తిరుపతి, రవి, పయాజ్, నర్సయ్య, సాయి ,మహేష్ ,రాజు, కిట్టు, తిరుపతి ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



# అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు

నిర్మల్, మే 7 (ప్రజాదర్బార్, ప్రతినిధి) అడవికి నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లడంతో పాటు అడవి జంతువులకు ఇబ్బందులు గురవుతాయని బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ శర్వానన్ అన్నారు. బుధవారం నిర్మల్ సిసిఎఫ్ కార్యాలయంలో ఎఫ్డిఓ నాగిని భాను, నిర్మల్ ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాలనే కొందరు వ్యక్తులు అడవికి నిప్పు పెడుతున్నారని తద్వారా వన్యప్రాణులు ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. అడవులకు నిప్పు పెడితే అటవీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవికాలంలో వన్యప్రాణులకు తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తాగునీటి ఎద్దడి నివారణకు గ్రామపంచాయతీలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నట్లు వివరించారు. చించోలి పార్కు సందర్శకుల సంఖ్యను పెంచి ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దిమ్మదుర్తి తుర్కమ్ చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకుల సంఖ్యను పెంచుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తురకం చెరువు వద్ద కాటేజీలు ఏర్పాటు చేసి పర్యాటకులు బస చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించే విధంగా సఫారీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని వివరించారు.

# సీహెచ్ మంగమ్మకు గణితంలో పీహెచ్డీ

పటాన్ చెరు, మే 7, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. మంగమ్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నిలువు పోరస్ ప్లేట్ అంతటా మాగ్నెటోహైడ్రోడైనమిక్ ద్రవ ప్రవాహం యొక్క వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రభావం' అనే అంశంపై ఆమె అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సిద్దులు మల్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మంగమ్మ అయస్కాంత ప్రభావంలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహాల సంక్లిష్ట ప్రవర్తనను అన్వేషించినట్టు తెలిపారు. ఆమె అధ్యయనం అస్థిర, స్థిరమైన మాగ్రెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్డీ) ప్రవాహాలపై దృష్టి పెట్టి, స్నిగ్ధత విక్షేపణ, రసాయన ప్రతిచర్యలు, సోరెట్, డుఫోర్ ప్రభావాలు, రేడియేషన్, వేరియబుల్ ద్రవ లక్షణాలు, స్తరీకరణ వంటి పారామితులను కలుపుకున్నట్టు పేర్కొన్నారు. సారూప్ పరివర్తనలు, పరిమిత మూలక పద్ధతి, రంజ్–కుట్టా షూటింగ్ పద్ధతి వంటి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి, ఈ పరిశోధన వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లపై వివిధ భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన అంతర్దృష్టులను అందించినట్టు వివరించారు. డాక్టర్ మంగమ్మ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్



ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు....



ముత్తారం,మే07(ప్రజాదర్బార్) ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పండ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్రావు,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్,ఎల్లంకి సత్యనారాయణ,బీరవెల్లి మురళీధర్,మల్యాల వెంకట రాజం,కోటగిరి మారుతి,కోటగిరి అంజి ప్రసాద్,ఎల్లంకి రాజు,కోటగిరి సంతోష్,పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణహిత చేవెళ్ల పథకంకు 23 కోట్ల 15 లక్షలు లను మంజూరు చేయడానికి కృషి చేసిన షబ్బీర్ అలీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి మే ప్రాణ హిత చేవెళ్ల నిధులు కేటాయింపు హర్ష నీయం, మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌ శ్రీ  సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు మిషన్ భగీరథ నీటిని మల్లన్న గుట్ట కామారెడ్డికి తరలించిన ఘనత షబ్బీర్ అలీ గారికి దక్కుతుందన్నారు, మాచారెడ్డి మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్ యువజన అధ్యక్షులు రాజిరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు డైరెక్టర్ రాజలింగం మక్బూల్ రామచంద్రం. ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్. మైనారిటీ అధ్యక్షులు అస్లాం. గ్రామ అధ్యక్షులు బన్షి




నాయక్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకులు మండల యుజన నాయకులు మరియు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాలాభిషేకంలో పాల్గొనడం జరిగింది.

## బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శంకర్ బాబు

హుస్నాబాద్, మే 07 (ప్రజా దర్బార్)భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులుగా బత్తుల శంకర్ బాబు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బత్తుల శంకర్ బాబు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ %శ్రీఖ% నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి కలవగా శంకర్ బాబును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసినందుకు హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి  బండి సంజయ్ కుమార్, బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు  జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,దూది శ్రీకాంత్ రెడ్డి,రాంగోపాల్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్, రాష్ట్ర నాయకురాలు లక్కి రెడ్డి తిరుమల ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి, అందరి సహకరంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసే దిశగా కృషి చేస్తానని తెలియజేశారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు.

# మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

దేవరకొండ, మే 7, (ప్రజాదర్బార్):అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందుతాయని, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండల పరిధిలోని మర్రిచెట్టు తండా వద్ద 15 లక్షల రూపాయల వ్యయంతో మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, ట్రైకార్ నిధులతో నిర్మించిన గోదామును నాబార్డ్ సూర్యాపేట డిడిఎం రవీంద్ర నాయక్ తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు దేవరకొండ మండల పరిధిలోని శక్రు తండా, మైనంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం ను రైతులు



అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల జీవితాలు మారుతాయి, వారి జీవన ప్రమాణాలు పెరుగుతుందని తెలిపారు. నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్య నిర్మాణ చొరవలో భాగంగా "లోప రహిత క్రమశిక్షణ, ఆపిల్ (డి.ఏ.ఆర్) కేసుల నిర్వహణ"పై ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం

## సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహణ





(ప్రజాదర్బార్/హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం బుధవారం (07.05.2025) నాడు సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో "లోప రహిత క్రమశిక్షణ, ఆపిల్ (డి.ఏ.ఆర్) కేసుల నిర్వహణ"అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. విజిలెన్స్ బ్రాంచ్ సామర్థ్య నిర్వహణ చెరువులో భాగమైన"పార్టీపై లెక్చర్ సిరీస్"కింద ఇది మూడవ ఉపన్యాసం అని తెలుసుకోవాలి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గౌరవ అతిథిగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. వినయన్, ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్, కోఆర్డినేట్ అండ్ జనరల్ మేనేజర్ కార్యదర్శి మల్లాది శ్రీనివాస్ ముఖ్య వక్తగా హాజరై "డి ఎ ఆర్ కేసు లోపాలు లేని నిర్వహణ"అనే అంశంపై మాట్లాడారు. ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ భారతీయ రైల్వేలలో డి.ఏ.ఆర్ (క్రమశిక్షణ, ఆపిల్ రూల్స్) చర్య రైల్వే ఉద్యోగులలో క్రమశిక్షణను కాపాడేందుకు అలాగే జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి కీలకమైన సాధనాల్లో ఒకటి అని మల్లాది శ్రీనివాస్ పేర్కొన్నారు. డి.ఏ.ఆర్ కేసులను ప్రాసెస్ చేసేటప్పుడు విచారణ నిర్వహించేటప్పుడు అనుసరించాల్సిన సరైన విధానాలపై అవగాహన చాలా ముఖ్య మైనది అన్నారు. తరచుగా, క్రమశిక్షణ చర్యల సమయంలో జరిగే విధానపరమైన లోపాల వలన అడ్మినిస్ట్రేషన్ ఎటువంటి ముగింపు చర్య తీసుకోలేకపోతాయని తెలిపారు. ఈ ఉపన్యాసం ప్రధానంగా దోషరహిత క్రమశిక్షణ చర్యలను చేపట్టడంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. దోషరహిత చార్జ్ సీట్లను తయారు చేయడం, ప్రస్తుతం ఉన్న నియమాలను పాటించడం, విచారణలు నిర్వహించడానికి సరైన విధానాలు, జరిమానాలు విధించడం వంటి అంశాలపై చర్చించారు. క్రమశిక్షణ చర్యల నిర్వహణలో గుర్తించబడిన ఒకలపై వివిధ కేసు చట్టాలు కూడా చర్చించబడ్డాయి. చట్టపరమైన వేదికలలో కోర్టు కేసు జరుగుతున్నప్పుడు విధానపరమైన లోపాలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రమశిక్షణ చర్యలను ఎలా నిర్వహించాలో అనే అంశంపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఈ ఉపన్యాసంలో పాల్గొన్న వారి జ్ఞానాన్ని మెరుగుపరచడంలో, ఈ అంశంపై వారి అవగాహనను పెంచడంలో ఈ స్టేషన్ చాలా ప్రయోజనకరంగా ఉంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, అప్పిలు నియమాలు (డి.ఏ.ఆర్) అంశం చాలా విస్తృతమైనది. సున్నితమైనది కూడా. దీనిని వివరించడానికి చాలా అనుభవం, నైపుణ్యం అవసరమని అన్నారు. ఈ సెషన్ డి.ఏ.ఆర్ కేసులను పరిష్కరించే అధికారులు అలాగే సిబ్బందికి చాలా ఉపయోగకరంగా, విద్యావంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. డి.ఎ.ఆర్ కేసును పరిష్కరించేటప్పుడు డీలర్ తప్పులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిఎం తెలియజేశారు. విజిలెన్స్ ఎల్లప్పుడూ ప్రివెంటివ్ పాజిటివ్ దృక్పతంగా ఉండాలన్నారు. శిక్షాత్మకంగా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ దశలో దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ బృందం అధికారులు, సిబ్బంది లో అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తూ "పోర్టుపై లెక్చర్ సిరీస్"నిర్వహించడం ద్వారా పనిలో పారదర్శకతను ప్రోత్సహించడానికి, సంస్థ కూడా అపారమైన ప్రయోజనాలను పొందుతుందని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది, అధికారుల ప్రయోజనం కోసం ఉపన్యాస శ్రేణిని నిర్వహించడంలో విజిలెన్స్ బ్రాంచ్ చేసిన కృషిని దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ అగర్వాల్ అభినందించారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జే. వినయన్ క్రమశిక్షణ చర్యలను నిర్వహించడంలో కనిపించే కొన్ని సాధారణ ఒకటోకలను తమ ప్రసంగంలో ప్రస్తావించారు. తమ విధులలో భాగంగా అనుసరించాల్సిన సరైన విధానాల గురించి తమను తాము అవగాహన చేసుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాల్గొన్న వారిని కోరారు.

# సిపిఐ అక్కన్నపేట మండల మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యేడల గణేష్

హుస్నాబాద్, మే 07 (ప్రజా దర్బార్)ఈ నెల 16 న గోవర్ధనగిరి లో జరిగే భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)అక్కన్నపేట మండల మహాసభలను జయప్రదం చేయాలనీ సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్ అన్నారు.బుధవారం రోజున గౌరవెల్లి కొత్త కాలని లో సిపిఐ అక్కన్నపేట మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేసి,ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం మహాసభలను జయప్రదం కోసం గోవర్ధనగిరి తరలి రావాలని, గౌరవెల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కార్మికులకు, రైతులతో ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వనేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ గత 99సంవత్సరాలుగా భూమి కోసం, భూక్తి కోసం, శ్రామిక జన విముక్తి కోసం, సమసమాజ స్థాపనే ధ్యేయంగా నిరంతరం పోరాటం చేస్తూ, ఈ మధ్యే 100సంవత్సరాలలోకి అడుగు పెట్టిన గణ చరిత్ర కలిగిన పార్టీ అని, అనునిత్యం ప్రజఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే ధ్యేయంగా సమరశీల ఉద్యమాలు నిర్మిస్తున్న పోరాటాల రథసారాది అని అన్నారు.. దేశంలో అధికారం లో బీజేపీ ప్రభుత్వం గత పది ఏళ్లుగా కార్పొరేటికరణను మరింత వేగవంతం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు కట్టబేడుతున్నారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనెలు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెను భారం మోపుతుందని అన్నారు.. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని, కార్మికుల హక్కులను కాలారస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక ప్రజలకు కొంత నమ్మకం కలిగిందని,ప్రజల విశ్వాసం, నమ్మకంను పోగొట్టుకోకుండా ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ ఆయన అన్నారు.. సిపిఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలనీ, ఇందిరమ్మా ఇళ్లలో అర్హులైన వారిని గుర్తించి పేదలకు కేటాయించాలని అన్నారు.. గోవర్ధనగిరి లో జరిగే అక్కన్నపేట మండల మహాసభలకు అన్ని గ్రామాల నుండి తరలి రావాలని, అన్ని వర్గాల ప్రజలు మహాసభ విజయవంతం కోసం సహకారాలు అందించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, బొజ్జపురి రాజు, మంద శ్రీను,నాయకులు బోడిగే సుధాకర్,చీకట్ల తిరుపతి, బొల్లం రమేష్, బైరి శ్రీనివాస్, రవి, బోడిగే సంతోష్, రంగయ్య,సంతోష్, భాస్కర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..



# యుద్ధ పూర్వ సంసిద్ధత చౌరవలో భాగంగా..
# సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే

## పౌర రక్షణ కార్యక్రమం అనుగుణంగా హెూం మంత్రిత్వ శాఖ చేపట్టిన యుద్ధ పూర్వ సన్నద్ధత చౌరవ లో భాగంగా కాచిగూడ రాయచూర్ ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ల వద్ద నిర్వహణ









(ప్రజాదర్బార్/హైదరాబాద్): యుద్ధ పూర్వ సన్నద్ధత చెరువలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాచిగూడ, రాయచూరు, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ల వద్ద 7 మే, 2025(బుధవారం) నాడు విస్తృతంగా సివిల్ డిఫెన్స్ మాకు బిల్ నిర్వహించారు. క్లిష్టమైన పరిస్థితులలో అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలను, అంతర్ సంస్థ సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా విస్తృత యుద్ధపూర్వ సంసిద్ధత చౌరవలో భాగంగా ఈ డ్రిల్ చేపట్టబడింది. ఈ డ్రిల్ ను కంట్రోలర్ ఉదయనాథ్ కోట్ల పర్యవేక్షణలో పౌర రక్షణ వాలంటీర్లు, బోధకులు అలాగే సంబంధిత సిబ్బంది బృందంతో కలిసి నిర్వహించడం జరిగింది. అంకిత భావంతో కూడిన ఈ బృందం ఈ డ్రిల్ లో చురుకుగా పాల్గొని ఊహించని అత్యవసర పరిస్థితులలో, శత్రువు దాడి దృశ్యాలను అనుకరించడంలో రైల్వే యొక్క మొత్తం సంసిద్ధతను అంచనా వేయడానికి దోహద పడేలా చేశారు. అలాగే రాయచూరు, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ ల వద్ద జరిగిన మాక్ డ్రిల్ లో సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు, ఆర్ పి ఎఫ్, రైల్వే సిబ్బంది కూడా పాల్గొన్నారు. మాక్ డ్రిల్ లోని కీలక అంశాలు సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించడంలో దక్షిణ మధ్య రైల్వే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి రూపొందించిన సమగ్ర అత్యవసర ప్రతిస్పందన వ్యాయామాలను ఈ డ్రిల్ కలిగి ఉంది. ఇందులోని ప్రధాన కార్యకలాపాలు.. లివైమానిక దాడుల హెచ్చరిక సైరన్ లను సక్రీయం చేయడం, రైల్వే సిబ్బంది, ప్రయాణికులు అత్యవసర హెచ్చరికలకు వెంటనే స్పందించేలా చూసుకోవడం.క్రష్ బ్లాక్ అవుట్ చర్యల అమలు, అనుకరణ వైమానిక ముక్కు సమయంలో దృశ్య మానతను తగ్గించడానికి పవర్డౌన్ ప్రోటోకాల్ లను పరీక్షించడం. లినిర్దేశించిన భద్రత మండలాలకు ప్రయాణికుల సమన్వయ కదలికలను సులభతరం చేస్తూ తరలింపు ప్రణాళిక రిహార్సల్ లు. అగ్నిమాపక, ప్రాథమిక లైఫ్ సపోర్ట్ (బి.ఎల్.ఎస్), ప్రథమ చికిత్స నిర్వహణ, రెస్క్యూ ఆపరేషన్లతో సహా వివిధ పౌర రక్షణ సేవల కోసం కార్యాచరణ సంసిద్ధతను తనిఖీ చేస్తుంది. లిరైల్వే భద్రతా సిబ్బంది, స్థానిక అధికారులు, అత్యవసర ప్రతిస్పందనదారుల మధ్య ప్రతిస్పందన ఏకీకరణను పెంపొందించడానికి ఇంటర్.. ఏజెన్సీ సమన్వయ డ్రిల్. సివిల్ డిఫెన్స్ మాకు డీల్ ప్రయాణికుల భద్రత అలాగే ట్రైలర్ కార్యకలాపాల నిర్వహణలో ప్రతికూల పరిస్థితుల ను ఎదుర్కొనే ధైర్యం నిర్ధారించడంలో దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధతను బలవపేతం చేయడంలో కీలకంగా ఉపయోగపడుతుంది. రియల్ టైం అత్యవసర అనుకరణలో రైల్వే సిబ్బంది అలాగే స్వచ్ఛంద సేవకులను చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా, ఈ చౌరవ ప్రయాణికులు, రైల్వే సిబ్బందిలో విశ్వాసాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తుంది. తద్వారా రైల్వే కార్యకలాపాలను మరింత సురక్షితంగా, సంక్షోభ పరిస్థితులకు ప్రతిస్పందించేలా చేస్తుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ మార్క్ డ్రిల్ లో పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ విభాగం బృందానికి, ఇతర సభ్యులను అభినందించారు.

నిర్మాణాత్మక అత్యవసర ప్రతిస్పందన విధానాలను అమలు చేయడంలో, బహుళ ఏజెన్సీ సహకారాన్ని పెంపొందించడంలో దక్షిణ మధ్య రైల్వే క్రియాశీలమైన విధానాన్ని ఈ డ్రిల్ ప్రతిబింబిస్తుందని జనరల్ మేనేజర్ తెలిపారు. క్రమం తప్పకుండా నిర్వహించే మాక్ డ్రిల్ ద్వారా , దక్షిణ మధ్య రైల్వే పరిషత్తుల సంసిద్ధతను పెంపొందించడానికి, ఈలకమైన మౌలిక సదుపాయాలను రక్షించడానికి, సంక్షోభ సమయాల్లో ప్రయాణికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్- నేడు జరిగే డిప్యూటి సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి- ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, మే 7 (ప్రజాదర్బార్) : నేడు (మే – 8) న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

